SK1 one NEWS HD
www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com
ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 75 | పేజిలు : 08, వెల రూ. 2 రూ/ | శుక్రవారం 05-06-2026

ఏపీ కేబినెట్ భేటీ.. 'అమరావతి ఐ' సహా కీలక

## ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్

- లండన్ ఐ తరహాలో అమరావతిలో 'అమరావతి ఐ' నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్
- రాష్ట్రానికి కొత్త విమానయాన పాలసీ, పర్యాటకాన్ని పెంచేలా బీచ్ షాక్‌ల ఏర్పాటు
- అగ్రిగోల్డ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక కోర్టుకు సిబ్బంది నియామకం, సబ్ కమిటీ ఏర్పాటు
- పోలవరం ఎడమ కాలువకు సవరించిన అంచనాలు, పలు పారిశ్రామిక ప్రాజెక్టులకు భూకేటాయింపులు
- ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు సందర్భంగా చంద్రబాబు భావోద్వేగం
- రాష్ట్ర వికాసం కోసం ప్రజలు స్పష్టమైన తీర్పునిచ్చిన రోజు అన్న చంద్రబాబు

**సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ సమావేశం**

**జూన్ 4వ తేదీ ఏపీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది**

**రాష్ట్రాన్ని పునర్నిర్మించే బాధ్యతను తమ భుజాలపై పెట్టారు.**

**గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 125 రోజులకు పెంచుతూ కీలక నిర్ణయం**



ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సంచలన విజయాన్ని నమోదు చేసి, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి పునాది పడిన రోజును గుర్తుచేసుకుంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా ఒక భావోద్వేగ పోస్ట్ పెట్టారు. 2024 జూన్ 4వ తేదీ (ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు) ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వంలో ఐదేళ్లుగా సాగిన విధ్వంసకాండకు పూర్తిగా స్వస్తి పలికి.. రాష్ట్రాన్ని మళ్లీ వికాసం వైపు, మిగతా 2లో

## బలమైన భారత్ కోసం యువత ఎదురుచూపు: పవన్ కల్యాణ్

తన రాజకీయ ప్రయాణంలో యువత పాత్రను ప్రత్యేకంగా స్మరించుకుంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్.. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. 008లో ప్రజారాజ్యం పార్టీ(పీఆర్‌పీ) యువజన విభాగం 'యువరాజ్యం' కోసం పటిష్ఠమైన యువజన విభాగం నిర్మించాలని ప్రణాళిక చేశానని తెలిపారు.



తన రాజకీయ ప్రయాణంలో యువత పాత్రను ప్రత్యేకంగా స్మరించుకుంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్.. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. 2008లో ప్రజారాజ్యం పార్టీ(పీఆర్‌పీ) యువజన విభాగం 'యువరాజ్యం' కోసం పటిష్ఠమైన యువజన విభాగం నిర్మించాలని ప్రణాళిక చేశానని తెలిపారు. జనసేన పార్టీని స్థాపించి 12 ఏళ్లలో ఎన్నో కష్టాలు, పోరాటాలను అధిగమించిన తర్వాత.. పార్టీ కార్యకర్తలు ఇప్పుడు అనుభవం, పరిణితితో నిండి, సంస్థాగత బాధ్యతలు చేపట్టడానికి, రాజకీయాలు నిర్వహించడానికి, ప్రజా సమస్యలు పరిష్కరించడానికి మిగతా 2లో

## ప్రాంతీయ విద్వేషాలు రేపుతున్నారు: పవన్ కల్యాణ్‌పై కె. రామకృష్ణ ఫైర్




- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై సీపీఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.
- ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య పవన్ కల్యాణ్ ప్రాంతీయ విద్వేషాలు రేపుతూ కుట్రలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు
- జనసేన పార్టీకి సంబంధించిన జెండా, అజెండాలను పక్కనబెట్టేసి, కేవలం బీజేపీ జెండాను మోయడమే పవన్ ఏకైక పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. మిగతా 2లో

శ్రీసిటీలో రైల్వే రోలింగ్ మిల్లు..

## రష్యా దిగ్గజానికి లోకేష్ కీలక ప్రతిపాదనలు

**రష్యా పర్యటనలో నోవోస్టల్-ఎం చైర్మన్‌తో మంత్రి లోకేష్ సమావేశం**

- భారత్‌లో అత్యాధునిక ఈఏఎఫ్ స్టీల్ ప్లాంట్ నిర్మించాలని విజ్ఞప్తి
- శ్రీసిటీలో రైల్వే ట్రాక్ రోలింగ్ మిల్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదన
- ఆటోమోటివ్, షిప్‌బిల్డింగ్ పరిశ్రమలకు వైర్ ఫ్యాక్టరీ నిర్మాణంపై చర్చ
- లోకేష్ ప్రతిపాదనలను పరిశీలిస్తామన్న నోవోస్టల్ చైర్మన్



ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రష్యాలో పర్యటిస్తున్న రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్, తన పర్యటనలో మూడో రోజు కీలక సమావేశం నిర్వహించారు. రష్యాకు చెందిన ప్రముఖ మెటలర్జికల్ హోల్డింగ్ కంపెనీ 'నోవోస్టల్-ఎం' చైర్మన్ ఇవాన్ డెమ్చెంకోతో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో భేటీ అయ్యారు. భారత్‌లో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న మిగతా 2లో

## డీఎస్సీలో చేసిన పాపాలు చంద్రబాబును, మంత్రులను వదిలిపెట్టవు

**మంత్రి కొల్లు రవీంద్రకు పేర్ని నాని సవాల్**

- దమ్ముంటే నన్ను అరెస్ట్ చేయండి: పేర్ని నాని సవాల్
- దమ్ముంటే విచారణ జరిపి జైల్లో పెట్టాలని సవాల్
- ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో డీఎస్సీ, స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల భర్తీ వ్యవహారం ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతోంది.




ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో డీఎస్సీ, స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల భర్తీ వ్యవహారం ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతోంది. మిగతా 2లో

## ప్రజాగ్రహాన్ని అణిచివేసేందుకు ఎమర్జెన్సీ



- మరో ఏడాదిలో ప్రధాని పదవి నుంచి మోదీ దిగిపోతారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు..
- మోదీ తన చెప్పుచేతల్లో పెట్టుకొని నియంత్రించిన "వ్యవస్థ" ఇప్పుడు షేక్ అవుతోందని, కుప్పకూలుతోందని.. అందుకే తన అంచనా ప్రకారం ఆయన మరో ఏడాదికి మించి ప్రధానిగా కొనసాగరని చెప్పారు. మిగతా 2లో

## "ఓడించలేక, విభజించే యత్నం"

- -ఇరానీయులకు ఖమేనీ హైబ్రిడ్ వార్ అలర్ట్..!
- ఇరాన్ పై అమెరికా-ఇజ్రాయెల్ ఏకపక్షంగా ప్రారంభించిన యుద్ధం నాలుగు నెలలు దాటిపోయింది.



ఇరాన్ పై అమెరికా-ఇజ్రాయెల్ ఏకపక్షంగా ప్రారంభించిన యుద్ధం నాలుగు నెలలు దాటిపోయింది. అయినా పూర్తిగా యుద్ధం ఎప్పుడు ఆగుతుందో, ఉద్రిక్తతలు ఎప్పుడు తగ్గుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. ఓవైపు ట్రంప్ యుద్ధ అధికారాలకు కోతలు వేస్తూ అక్కడి చట్టసభలు నిర్ణయాలు తీసుకుంటున్నా.. ఇంకా ఆయన హెచ్చరికలు కొనసాగుతూనే ఉన్నాయి. మరోవైపు ఇజ్రాయెల్ కూడా

## రష్యాపైకి ఉక్రెయిన్ డ్రోన్ల దండు

- సెయింట్‌పీటర్స్‌బర్గ్ చమురు టర్మినల్‌పై దాడి
- దురాక్రమణ జెండా ఎగరేసి తమ భూభాగాలను ఆక్రమిస్తున్న రష్యాపై ఉక్రెయిన్ డ్రోన్ల దండును పంపి దాడికి తెగబడింది. రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్‌లోని కీలక చమురు టర్మినల్‌పై డ్రోన్లు దాడిచేశాయి.



కీవ్: దురాక్రమణ జెండా ఎగరేసి తమ భూభాగాలను ఆక్రమిస్తున్న రష్యాపై ఉక్రెయిన్ డ్రోన్ల దండును పంపి దాడికి తెగబడింది. రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్‌లోని కీలక చమురు టర్మినల్‌పై డ్రోన్లు దాడిచేశాయి. దీంతో నౌకాశ్రయం సమీప టర్మినల్ నుంచి అగ్నికీలలు మిగతా 2లో

## రానున్న గోదావరి పుష్కరాలను మహా కుంభమేళా తరహాలో అత్యంత వైభవంగా నిర్వహిస్తాం



- తక్షణమే పుష్కరాల ఏర్పాట్లకు దేవాదాయ శాఖ బ్లూప్రింట్ సిద్ధం చేయాలి
- ఆరు జిల్లాల్లో నది పరివాహక ప్రాంతాల్లో ఆలయల నిర్మాణం, మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి : మంత్రి ఆనం
- దేవాదాయ శాఖ ఉన్నతాధికారులకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలు

అమరావతి, జూన్ 4: రానున్న గోదావరి పుష్కరాలను దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచే విధంగా, మహా కుంభమేళా తరహాలో అత్యంత ఘనంగా నిర్వహించేందుకు మిగతా 2లో

అన్యాయం జరిగిన అభ్యర్థులు

## ధైర్యం కోల్పోవద్దు.. ఓపిక పట్టండి

- పరీక్ష నిర్వహణ, ఎంపికలో అంతులేని అక్రమాలు కనిపిస్తున్నాయి
- ఇష్టారాజ్యంగా జీవోలతో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు ఇచ్చేశారు
- దీనివల్ల అర్హులైన అభ్యర్థులకు అన్యాయం జరిగింది
- పార్టీ నుంచి లీగల్ ప్యానెల్ ఏర్పాటు చేసి వారి తరపున న్యాయ పోరాటం చేస్తాం
- మన ప్రభుత్వం రాగానే ఈ డీఎస్సీపై కమిషన్ వేసి విచారణ జరిపిస్తాం
- అన్యాయం జరిగిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం.. తప్పు చేసిన వారిని శిక్షిస్తాం
- 1998, 2008 డీఎస్సీలో అన్యాయం జరిగిన వారికి న్యాయం జరిగింది మన హయాంలోనే..
- చెరువుకొమ్ముపాలెంలో సరదాగా ఈతకు వెళ్లిన నలుగురు చిన్నారులు నీటి కుంటలో మునిగి మృతిచెందిన విషాదకర ఘటనపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

**సీబీఐతో విచారించాలి**

**చెరువుకొమ్ముపాలెంలో నలుగురు చిన్నారుల మృతి తీవ్ర విషాదకరం**

**ఎస్పీ బాలు జయంతి.. వైఎస్ జగన్ నివాళులు**

**బాధిత అభ్యర్థులకు న్యాయం జరిగేలా పోరాడతాం**

చెరువుకొమ్ముపాలెంలో సరదాగా ఈతకు వెళ్లిన నలుగురు చిన్నారులు నీటి కుంటలో మునిగి మృతిచెందిన విషాదకర ఘటనపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అత్యంత పిన్న వయసులో ఉన్న నలుగురు చిన్నారులు ఒకేసారి ప్రాణాలు కోల్పోవడం హృదయ విదారకమని



## గోదావరి పుష్కరాల్లో నేత్ర వైద్య శిబిరాలు నిర్వహించాలి



- ఆసుపత్రుల ఆవరణలో మొక్కలు నాటాలి
- పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు జరపాలి
- వచ్చే ఏడాది జూన్ లో జరగనున్న పవిత్ర గోదావరి పుష్కరాల్ని పురస్కరించుకుని వైద్య సేవల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. మిగతా 2లో

# హామీలను తుంగలో తొక్కిన కూటమి ప్రభుత్వం





## వైఎస్సార్‌సీపీ నేతల ధ్వజం

ప్యాపిలి జూన్ 04 (సీమ కిరణం న్యూస్) : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని వైఎస్సార్‌సీపీ నాయకులు మండిపడ్డారు. 'వెన్నుపోటుకు రెండేళ్లు' పేరిట గురువారం ప్యాపిలిలో నిరసన ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీగా తరలివెళ్లిన నాయకులు, కార్యకర్తలు అనంతరం కూటమి ప్రభుత్వ మేనిఫెస్టో ప్రతులను దగ్ధం చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి మెట్టు వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర బూత్ కమిటీ కార్యదర్శి బొర్రా మల్లిఖార్జున రెడ్డి, మండల కన్వీనర్ పోతుదొడ్డి కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు బోరెడ్డి పుల్లారెడ్డి మాట్లాడుతూ.. బీసీ, మైనారిటీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తానని హామీ ఇచ్చి మాట తప్పారని విమర్శించారు. 18 సంవత్సరాలు నిండిన మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామన్న హామీని కూడా ఇప్పటి వరకు అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వంగా కూటమి సర్కార్ మిగిలిపోయిందని దుయ్యబట్టారు. సూపర్ సిక్స్ హామీల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇప్పుడు ఆ హామీల ఊసే ఎత్తడం లేదని, ఇది ప్రజలకు చేసిన వెన్నుపోటు అని నేతలు ఆరోపించారు. ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మెట్టుపల్లి వెంకటేశ్వర రెడ్డి, బోరెడ్డి పుల్లారెడ్డి, పొదొడ్డి కృష్ణమూర్తి, కొండయ్య , బోరా మల్లికార్జున్ రెడ్డి, గజేంద్రనాథ్ రెడ్డి , రజనీకాంత్ రెడ్డి , చిన్నపూదిల్ల రామచంద్ర రెడ్డి , బోరెడ్డి కృష్ణారెడ్డి , వి. శ్రీనివాస్ రెడ్డి, రాజా మురళీకృష్ణ , బోరెడ్డి రాము , బోరెడ్డి రఘునాథ్ రెడ్డి , పి. ప్రేమసాగర్ రెడ్డి మెట్టు విఘ్నేశ్వర రెడ్డి, కమతం పుల్లారెడ్డి,చిన్న పుల్లారెడ్డి , ఏనుగుమర్రి మోహన్ , రామూర్తి, ఎర్రిస్వామి, రంగస్వామి, బషీర్ ,బోరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# డోన్ లో గ్రంథాలయ నూతన భవన నిర్మాణం త్వరలో చేపడతాము.





## కర్నూలు జిల్లా గ్రంథాలయ అధ్యక్షుడు తుగ్గలి నాగేంద్ర .



డోన్ టౌన్, జూన్ 04,(సీమ కిరణం న్యూస్): నిత్యం పాఠకులు , విద్యార్థిని, విద్యార్థులతో కళకళలాడుతూ వుండే డోన్ గ్రంథాలయానికి నూతన భవనం నిర్మాణం చేయించి రాష్ట్రంలోనే అత్యున్నత గ్రంథాలయంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని కర్నూలు జిల్లా గ్రంథాలయ అధ్యక్షుడు తుగ్గలి నాగేంద్ర తెలిపారు. డోన్ గ్రంథాలయ విషయం తెలుసుకున్న నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి డోన్ గ్రంథాలయ నూతన భవన నిర్మాణానికి 20 నుంచి 30 లక్షల రూపాయల దాకా విరాళం ఇవ్వడానికి సుముఖత వ్యక్తం చేశారని తుగ్గలి నాగేంద్ర తెలిపారు. గ్రంథాలయాలను, విద్యాలయాలను అత్యున్నతంగా తీర్చిదిద్దడంలో కూటమి ప్రభుత్వం విజన్ ఉన్న యువ నేత, విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని తెలిపారు. డోన్ గ్రంథాలయ రికార్డులు తనికి చేసి సంతృప్తి వ్యక్తం చేశాడు. డోన్ గ్రంథాలయ అధికారిణి రాధాబాయి డోన్ గ్రంథాలయాన్ని అభివృద్ధిలో తీసుకురావడానికి చేస్తున్న కృషిని తుగ్గలి నాగేంద్ర అభినందించాడు. ఈ సందర్భంగా వేసవి విజ్ఞాన శిబిరంలోని విద్యార్థిని, విద్యార్థులతో మాట్లాడాడు. దశాబ్దాలుగా పాఠకులు కోరుతున్న డోన్ గ్రంథాలయ నూతన భవనాన్ని మరియు డోన్ గ్రంథాలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిణి రాధాబాయి కర్నూలు జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు తుగ్గలి నాగేంద్రను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా గ్రంథాలయ శాఖ అధ్యక్షుడు తుగ్గలి నాగేంద్ర, డోన్ గ్రంథాలయ అధికారిణి రాధ బాయి, విద్యార్థిని, విద్యార్థులు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# చంద్రబాబు వెన్నపోటుకు రెండేళ్లు అమలు పై డోన్ లో వైఎస్ఆర్సిపి నిరసన







డోన్ టౌన్, జూన్ 04,(సీమ కిరణం న్యూస్): రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్ర మాజీ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని డోన్ పట్టణంలో వెన్ను పోటుకు రెండేళ్లు కార్యక్రమాన్ని పార్టీ కార్యాలయం నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టి పాత బస్టాండ్ సర్కిల్ నందు మేనిఫెస్టో కాపీలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి , జిల్లా వాలంటీర్ విభాగం అధ్యక్షుడు పోస్ట్ ప్రసాద్ , మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్ , పట్టణ అధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి , మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రామచంద్రుడు , మండల అధ్యక్షుడు సోమేశ్ యాదవ్ , జడ్పీటీసీ రాజ్ కుమార్ ,రాజవర్ధన్ గారు,దినేష్ గౌడ్ , ధారా ప్రతాప్ రెడ్డి , చంద్రశేఖర్ ,పాలుట్ల రఘురామ్ ,మాజీ కౌన్సిలర్లు, నాయకులు,కార్యకర్తలు అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# పది మంది బీఎల్వోలకు షోకాజ్ నోటీసులు



### కర్నూలు ఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశం

### ఎస్ఐఆర్ మ్యాపింగ్‌లో అలసత్వంపై ఆగ్రహం



కర్నూలు (సీమ కిరణం న్యూస్):జూన్ 4 : స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) మ్యాపింగ్ ప్రక్రియలో వెనుకబడిన పది మంది బీఎల్వోలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. గురువారం స్థానిక ఎస్‌బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో మ్యాపింగ్ ప్రక్రియలో వెనుకంజలో ఉన్న బీఎల్వోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శించిన బీఎల్వోలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిర్దేశించిన 45 రోజుల గడువులోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే బీఎల్వోలు, ఎన్నికల సిబ్బందికి 2002 ఓటరు జాబితాను 2026 ఓటరు జాబితాతో సరిపోల్చే ప్రక్రియపై ప్రత్యేక శిక్షణ అందించామని తెలిపారు.అన్ని ఏర్పాట్లు, శిక్షణలు పూర్తయినప్పటికీ కొందరు బీఎల్వోలు అలసత్వం ప్రదర్శించడం సమంజసం కాదని కమిషనర్ చల్లా ఓబులేసు హెచ్చరించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

# వాటర్‌మెన్ బాధ్యతగా పనిచేయాలి

### పంచాయతీ కార్యదర్శి : శివ కుమార్ గౌడ్

### ప్రజల దాహం తీర్చడమే మన ధర్మం



ప్యాపిలి జూన్ 04 (సీమ కిరణం న్యూస్) : గ్రామ ప్రజలకు తాగునీరు అందించే బాధ్యత వాటర్‌మెన్‌దే. టైం ప్రకారం నల్లాలకు నీళ్లు వదలాలి. నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటాం" అని పంచాయతీ కార్యదర్శి ఎం. సుజాత హెచ్చరించారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో గ్రామ వాటర్‌మెన్, వాల్వ్ ఆపరేటర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు.సమయపాలన పాటించి తప్పనిసరి ఉదయం 6:00 నుండి 8:00 వరకు, సాయంత్రం 5:00 నుండి 6:30 వరకు తప్పనిసరిగా నీళ్లు సరఫరా చేయాలి. వీధుల్లో పైపులైన్లు లీక్ అయితే, నల్లాలు పాడైతే 24 గంటల్లో రిపేర్ చేయాలి. ఓవర్‌హెడ్ ట్యాంక్‌ను వారానికి రెండుసార్లు శుభ్రం చేసి క్లోరినేషన్ చేయాలని తెలిపారు. ఏ వార్డులో నీళ్లు రాలేదని ఫిర్యాదు వచ్చినా అదే రోజు పరిష్కరించాలి. 'ఇది నా పరిధి కాదు' అని తప్పించుకోవద్దు" అని స్పష్టం చేశారు.రోజూ మోటార్ ఆన్/ఆఫ్ టైమ్, ట్యాంక్‌లో నీటి మట్టం, క్లోరిన్ కలిపిన వివరాలు లాగ్ బుక్‌లో నమోదు చేయాలన్నారు.

# ఏఎస్‌పేట దర్గా వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్సై జిలాని





నెల్లూరు, ఆత్మకూరు,ఏఎస్‌పేట, జూన్ 04, (సీమకిరణం న్యూస్) : ఏఎస్‌పేట దర్గా వద్ద భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేస్తూ ప్రతి శుక్రవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్సై జిలాని తెలిపారు. శుక్రవారం దర్గా వద్దకు సిబ్బందితో చేరుకున్న ఆయన, అక్కడికి వచ్చిన భక్తుల వివరాలను నమోదు చేసి గుర్తింపు పత్రాలను పరిశీలించారు. పుణ్యక్షేత్రాల వద్ద అసాంఘిక కార్యకలాపాలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యగా ఈ తనిఖీలు చేపడుతున్నట్లు చెప్పారు. భక్తులు తప్పనిసరిగా ఆధార్ లేదా ఇతర గుర్తింపు పత్రాలు వెంట తీసుకురావాలని సూచించారు. రాత్రి వేళల్లో దర్గా సిబ్బందితో పాటు పోలీసులు పహారా నిర్వహించి భద్రత కల్పిస్తారని తెలిపారు. ఇక్కడ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న తమను సంప్రదించవచ్చని ఎస్సై జిలాని సూచించారు..

### ఈ నెల 5 వ తేదీన పాణ్యం నియోజకవర్గంలో

### ఒక నెల- ఒక నియోజకవర్గం- 4 పర్యటనలు కార్యక్రమం 4 వ పర్యటన

### కర్నూలు నగరం మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో ప్రజల నుండి వినతుల స్వీకరణ

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి




కర్నూలు, (సీమకిరణం న్యూస్)జూన్ 04: ఈ నెల 5 వ తేదీన పాణ్యం నియోజకవర్గంలో ఒక నెల- ఒక నియోజకవర్గం- 4 పర్యటనలు కార్యక్రమం 4 వ పర్యటన కర్నూలు నగరం ఎస్ బి ఐ కాలనీ లోని మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో నిర్వహించడం జరుగుతోందని, ఈ కార్యక్రమం లో ప్రజల నుండి వినతులను స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఒక ప్రకటన లో తెలిపారు. 5 వ తేదీ ఉదయం 10 గంటల నుండి నిర్వహించే ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, పాణ్యం ఎమ్మెల్యే, అధికారులు పాల్గొంటారని, కల్లూరు, ఓర్వకల్లు మండలాలు, నగర పరిధిలోని 16 వార్డ్ లలో ఉన్న ప్రజలు తమ సమస్యలను తెలుపుకోవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# 'జెన్ జీ'.. చూస్తోంది జాగ్రత్త!

..మా పార్టీకి సుదీర్ఘ చరిత్ర ఉందన్న నినాదానికి కాలం చెల్లింది. యువతరంతో కనెక్ట్ కాని పార్టీలు మెల్లగా తెరమరుగవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడులో జెన్ జీ, జెన్ ఆల్ఫా పదాలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రముఖంగా ప్రస్తావించారు...స్వాతంత్ర్యం వచ్చి దాదాపు ఎనభై సంవత్సరాలు అవుతున్నందున స్వాతంత్ర్య పోరాటంలో అప్పటి కాంగ్రెస్ నాయకుల పాత్ర, తెల్ల దొరల పాలనలో ఈ దేశ ప్రజలు అనుభవించిన కష్టాల గురించి నేటి తరానికి అవగాహన లేకుండా పోయింది. దేశానికి స్వాతంత్ర్యం ఆషామాషీగా రాలేదని, ఎంతో మంది ప్రాణత్యాగం చేశారనే విషయం కూడా నేటి తరం తెలుసుకోలేకపోతోంది...డెబ్బై అయిదేళ్లు పైబడిన ప్రధాని మోదీ ఈ దేశం యువతతో కనెక్ట్ అవుతుండగా... వయసులో చిన్నవాడైన రాహుల్ గాంధీ యువతను ఆకట్టుకోలేక పోతున్నారు. ఈ పరిస్థితికి కారణాలను అన్వేషించకుండా కాలం చెల్లిన విధానాలు, వివాదాలతోనే ఆ పార్టీ ముందుకు వెళుతోంది...మోదీ అధికారంలోకి వచ్చి పన్నెండేళు అవుతోంది. ప్రజల్లో ఆయన పట్ల కూడా కొంత విముఖత ఏర్పడటం మొదలైంది. ప్రతిపక్షం బలంగా లేనప్పుడు ప్రజలే ప్రతిపక్షం బాధ్యత తీసుకుంటారు. బొద్దింకల ఉద్యమమే ఇందుకు నిదర్శనం. అభిజిత్ అనే ఒక దళిత యువకుడు సోషల్ మీడియా వేదికగా ప్రారంభించిన కాక్రోచ్ జనతా పార్టీకి ఫాలోవర్ల సంఖ్య భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ పార్టీలను మించిపోయింది..ఢిల్లీ నుంచి గల్లీ దాకా వివిధ స్థాయిల్లో ఇప్పుడు జవాబుదారీతనం లోపించింది. అధికార దుర్వినియోగం పెచ్చరిల్లింది. ప్రభుత్వాలలో ఏ స్థాయిలో కూడా జవాబుదారీతనం కనిపించడం లేదు. లంచం ఇవ్వనిదే కాగితం కదలని పరిస్థితి. ఈ కారణంగానే ఈ దేశ యువతలో ఆశలు, ఆకాంక్షలతో పాటు నిరాశా నిస్పృహలు చోటుచేసుకుంటున్నాయి...నేపాల్, బంగ్లాదేశ్‌లో ప్రజల్లో తిరుగుబాటుకు ప్రభుత్వాలలో జవాబుదారీతనం లోపించడమే ప్రధాన కారణంగా చెబుతున్నారు. దురదృష్టవశాత్తు మన దేశంలో కూడా రాజకీయ వ్యవస్థ మీదే కాదు - కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థ, మీడియా పట్ల కూడా ప్రజల్లో అసంతృప్తి ఉంది. ఈ నేపథ్యంలోనే బొద్దింకల పార్టీ పుట్టుకొచ్చింది...అభివృద్ధి మాత్రమే ఓట్లు తెచ్చి పెట్టదు. ప్రభుత్వం పట్ల ప్రజల్లో, ముఖ్యంగా యువతలో ఫీల్ గుడ్ భావన కల్పించాలి. అది రావాలంటే ఇటు ప్రభుత్వంలో, అటు పార్టీలో జవాబుదారీతనాన్ని నెలకొల్పాలి. రాష్ట్రంలో మూడో పార్టీకి చోటు లేదని భావించడానికి లేదు.జెన్ జీ-- జెన్ ఆల్ఫా! ఇప్పుడు కొత్తగా బొద్దింకలు! ఈ పదాలు వినపడినప్పుడల్లా మన దేశంలోని ప్రధాన రాజకీయ పార్టీలు ఉలిక్కిపడుతున్నాయి. నిన్నటి తరం ఆలోచనలతో, పాత చింతకాయ పచ్చడి విధానాలతో నడుస్తున్న పార్టీలకు ఎన్నికలలో నవతరం నుంచి ప్రతిఘటన ఎదురవుతోంది. యువతరంలో ఆశలు--ఆకాంక్షలు పెరుగుతున్న సమయంలోనే నిరాశా నిస్పృహలు కూడా వారిని కమ్మేస్తున్నాయి. ఫలితంగానే జెన్ జీ--బొద్దింకలు వంటి నినాదాలు పుట్టుకొచ్చి సంప్రదాయ రాజకీయ పార్టీలను తుడిచిపెడుతున్నాయి. మా పార్టీకి సుదీర్ఘ చరిత్ర ఉందన్న నినాదానికి కాలం చెల్లింది. యవతరంతో కనెక్ట్ కాని పార్టీలు మెల్లగా తెరమరుగవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడులో జెన్ జీ, జెన్ ఆల్ఫా పదాలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రముఖంగా ప్రస్తావించారు. నవతరంతో పార్టీ అనుబంధాన్ని పటిష్ఠం చేసే ప్రయత్నం చేశారు. తమిళనాడు ఎన్నికల ఫలితాల నేపథ్యంలో చంద్రబాబు యువత ప్రాధాన్యాన్ని గుర్తించినట్టుంది. ప్రధాని నరేంద్ర మోదీ కూడా సామాజిక మాధ్యమాలలో యువతరం వెలిబుచ్చుతున్న అభిప్రాయాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని తదనుగుణంగా వ్యూహాలు రూపొందించుకోవాలని పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. నిన్నటి తరానికి చెందిన ఈ ఇరువురు నాయకులూ రేపటి తరం గురించి ఆలోచించడానికి కారణం లేకపోలేదు. ఈ క్రమంలో ముందుగా కాంగ్రెస్ పార్టీ గురించి తెలుసుకుందాం. స్వాతంత్ర్య సంగ్రామాన్ని ముందుండి నడిపించిన కాంగ్రెస్ పార్టీ... ఆ తర్వాత దేశాన్ని సుదీర్ఘ కాలం పరిపాలించింది. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ నుంచి లాల్‌బహదూర్ శాస్త్రి, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్‌సింగ్ కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రధానమంత్రులుగా పనిచేశారు. స్వాతంత్ర్యం వచ్చి దాదాపు ఎనభై సంవత్సరాలు అవుతున్నందున స్వాతంత్ర్య పోరాటంలో అప్పటి కాంగ్రెస్ నాయకుల పాత్ర, తెల్ల దొరల పాలనలో ఈ దేశ ప్రజలు అనుభవించిన కష్టాల గురించి నేటి తరానికి అవగాహన లేకుండా పోయింది. దేశానికి స్వాతంత్ర్యం ఆషామాషీగా రాలేదని, ఎంతో మంది ప్రాణత్యాగం చేశారనే విషయం కూడా నేటి తరం తెలుసుకోలేకపోతోంది. ఫలితంగా ప్రజల్లో జాతీయ భావం మసకబారిందిఈ కారణంగానే కాంగ్రెస్ పార్టీ కూడా నేటి తరానికి దూరమైంది. కాంగ్రెస్ నాయకుల పెడ ధోరణులు కూడా మరో ప్రధాన కారణం. నాయకులు అవినీతి రొచ్చులో మునిగితేలడం వల్ల ప్రజలకు కాంగ్రెస్ దూరమైంది. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ బలిదానాల గురించి ఈ తరానికి పెద్దగా తెలియదు. పార్టీని ఎప్పటికప్పుడు యువతతో కనెక్ట్ చేసుకునే పనిని కాంగ్రెస్ నాయకులు కూడా చేయలేదు. విధానాలను, ఆలోచనలను సవరించుకొని నవీకరించుకోలేదు.

# కస్టమర్లకు అలర్ట్.. తెలంగాణలో ఇక ఈ బ్యాంక్ కనిపించదు..

## ఏపీలో మాత్రమే ఉంటుంది..!

ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల్ని మరింత సమర్థంగా నిర్వహించేందుకు.. ఖర్చుల్ని నియంత్రించేందుకు.. వీటిని విలీనం చేయాలని కేంద్రం చూస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ప్రక్రియ ప్రారంభమైంది. ఒక రాష్ట్రంలో ఒకే ఆర్ఆర్‌బీ ఉండాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలోనే తాజాగా తెలంగాణలో ఆర్ఆర్‌బీలకు సంబంధించి కీలక ప్రకటన వచ్చింది.

ఏపీజీవీబీ తెలంగాణ గ్రామీణ బ్యాంక్

కేంద్ర ప్రభుత్వం గ్రామీణ బ్యాంకుల విలీన ప్రక్రియ షురూ చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే.. ఒక రాష్ట్రంలో ఒకే గ్రామీణ బ్యాంకు ఉండాలని ఆదేశాలు జారీ చేసింది. గ్రామీణ బ్యాంకుల్నే రీజనల్ రూరల్ బ్యాంక్స్ అంటారు. ఒకే రాష్ట్రం.. ఒకే గ్రామీణ బ్యాంక్ నినాదంతో దీనిని తీసుకొచ్చింది. ఈ ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల నిర్వహణలో సమర్థత పెంచుతూ.. ఖర్చుల్ని తగ్గించేందుకే కేంద్ర ప్రభుత్వం.. ఈ బ్యాంకుల విలీన ప్రక్రియను మరింత వేగవంతం చేస్తోంది. ఇదివరకే 3 దశలుగా ఈ విలీన ప్రక్రియ జరగ్గా.. ఇప్పుడు నాలుగో విడత మొదలుపెట్టింది. 2025, జనవరి 1 నుంచే ఈ కొత్త వ్యవస్థ అమల్లోకి రానుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కూడా మొత్తం 5 గ్రామీణ బ్యాంకులు ఉన్న సంగతి తెలిసిందే.ఇప్పుడు ఇవి కూడా విలీనం కానున్నాయి. పెద్ద బ్యాంకులో విలీనం అవుతాయని చెప్పొచ్చు. తాజాగా ఈ విలీనానికి సంబంధించి.. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు కీలక ప్రకటన చేసింది. బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్ సహా.. తన ట్విట్టర్ హ్యాండిల్‌లోనూ ఇంపార్టెంట్ పబ్లిక్ నోటీస్, ముఖ్య గమనిక అంటూ ప్రకటన విడుదల చేసింది.ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు .. రెండు తెలుగు రాష్ట్రాల్లో సేవలు అందిస్తుండగా.. ఇక కేవలం ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం కానుంది. తెలంగాణలోని ఏపీజీవీబీ శాఖలు అన్నీ.. అక్కడి గ్రామీణ బ్యాంక్ అయిన తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనమై కార్యకలాపాల్ని కొనసాగించనున్నాయి. ఇక ఏపీజీవీబీ సేవలు ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే కొనసాగుతాయని స్పష్టం చేసింది. ఆంధప్రదేశ్‌లో ఇదే పేరుతో కార్యకలాపాలు కొనసాగించనున్నట్లు తెలిపింది. జనవరి 1 నుంచి ఇది అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది.ఈ విలీన ప్రక్రియలో భాగంగా.. తెలంగాణలోని మొత్తం 493 ఏపీజీవీబీ బ్రాంచులు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో కలిసి పోనున్నాయి. ఏపీలోని 278 బ్రాంచులు.. అదే పేరుతో ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగనున్నాయి. ఈ క్రమంలోనే తెలంగాణ సహా ఏపీలోని తమ కస్టమర్లకు నోటీసు విడుదల చేసింది. ఈ రెండు బ్యాంకుల మధ్య ఇప్పుడు ఆస్తులు, అప్పులు విభజనకు లోబడి ఉంటాయి. బ్యాంకుల విలీన ప్రక్రియలో భాగంగా.. తెలంగాణలోని తమ బ్రాంచులు అదే ప్రదేశంలో ఉంటాయని.. ఏదైనా సమాచారం కోసం బ్యాంకును సంప్రదించమని కోరింది.ముఖ్యంగా బ్యాంకుల విలీనం నేపథ్యంలో.. ఏర్పడే సాంకేతిక సమస్యల కారణంగా.. డిసెంబర్ 28 నుంచి డిసెంబర్ 31 వరకు అంటే 4 రోజుల పాటు .. అన్ని బ్రాంచుల్లో బ్యాంకింగ్ సేవలు సహా ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్స్ అందుబాటులో ఉండకపోవచ్చని తెలిపింది. ఇందులో యూపీఐ, ఏటీఎం సర్వీసులు కూడా ఉన్నాయి. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని.. కస్టమర్లు సహకరించి డిసెంబర్ 27 లోపు బ్యాంక్ అత్యవసర పనుల్ని పూర్తి చేసుకోవాలని బ్యాంకు కోరుతోంది.





# పర్సనల్ లోన్ కోసం అప్లై చేస్తున్నారా? ముందుగా ఇది తెలుసుకోవాలి? వడ్డీ రేట్లు, ఛార్జీలు సహా..!

ఇటీవల చిన్న చిన్న అవసరాల కోసమైనా.. చాలా మంది బ్యాంకుల్లో పర్సనల్ లోన్లు తీసుకునేందుకు మొగ్గుచూపుతున్నారు. అయితే లోన్ తీసుకునే ముందు చాలా విషయాల్ని పరిగణనలోకి తీసుకోవాలి. వడ్డీ రేట్లు బ్యాంకుల్ని బట్టి మారుతుంటాయి. ఇంకా దేంట్లో సురక్షితమో తెలుసుకోవాలి. ఛార్జీలు దేంట్లో ఎలా ఉన్నాయని ఇలా చాలా విషయాల్ని పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది.ఒకప్పటితో పోలిస్తే ఈ రోజుల్లో బ్యాంకుల్లో పర్సనల్ లోన్లు తీసుకునే వారి సంఖ్య విపరీతంగా పెరిగిపోయిందని చెప్పొచ్చు. బ్యాంకులు కూడా అంతకుముందు కంటే ఇప్పుడు ఈజీగానే లోన్లు మంజూరు చేస్తున్నాయి. పెద్దగా ప్రాసెసింగ్ టైమ్ కూడా పట్టట్లేదు. డాక్యుమెంటేషన్ కూడా పెద్దగా లేకుండానే క్షణాల్లో కూడా లోన్లు మంజూరు చేస్తున్నాయి. అయితే బ్యాంకుల్లో లోన్లు తీసుకునే ముందు దరఖాస్తుదారులు కొన్ని విషయాల్ని తెలుసుకోవాల్సి ఉంటుంది. వడ్డీ రేట్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఒక బ్యాంకుకు ఇంకో బ్యాంకుకు వడ్డీ రేట్లలో చాలా తేడా ఉండొచ్చు. ఇంకా ఛార్జీలు కూడా ఇదే విధంగా ఒక్కో దాంట్లో ఒక్కోలా ఉండొచ్చు. ఇవేంటో మనం ఇప్పుడు చూద్దాం.ముందుగా క్రెడిట్ స్కోరు చాలా కీలకం. ముందునుంచే క్రెడిట్ స్కోరు 750 అంతకంటే ఎక్కువ ఉండేలా చూసుకోవాలి. ఇంకా క్రెడిట్ కార్డుల్ని వాడుతున్నప్పుడు.. క్రెడిట్ కార్డు పరిమితిలో 30 శాతం దాటకుండా చూసుకోవాలి. ఒకే సమయంలో ఎక్కువ క్రెడిట్ కార్డులు లేదా పర్సనల్ లోన్ల కోసం అప్లై చేయకూడదు. ఇదే క్రెడిట్ స్కోరుపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. ఏ లోన్ అయినా గడువులోపు తీర్చేయాలి. అప్పుడే క్రెడిట్ స్కోరు మెరుగ్గా ఉంటుంది. క్రెడిట్ స్కోరు మెరుగ్గా ఉన్నప్పుడు తక్కువ వడ్డీకే లోన్ పొందొచ్చు.చాలా ప్రముఖ బ్యాంకుల్లో పర్సనల్ లోన్ వడ్డీ రేట్లు 10 నుంచి 14 శాతం వరకు ఉన్నాయి. కొన్ని %చీదీఖీజ% లు బ్యాంకుల కంటే రెట్టింపు వడ్డీని వసూలు చేస్తున్నాయి. అందుకే మెరుగైన క్రెడిట్ స్కోరు నిర్వహిస్తూ.. తక్కువ వడ్డీ రేటుతోనే లోన్ తీసుకునేందుకు ప్రయత్నించాలి. ఈఎంఐ టెన్యూర్ కూడా వీలైనంత తక్కువగా ఉండేలా చూసుకోవాలి. అప్పుడు వడ్డీ కూడా తగ్గే అవకాశం ఉంటుంది.లోన్ వేగంగా పొందాలంటే ఇప్పటికే శాలరీ అకౌంట్ లేదా డిపాజిట్స్ లేదా క్రెడిట్ కార్డు నిర్వహిస్తున్న బ్యాంకును సంప్రదించడం మంచిది. బ్యాంకుకు మీ నెలవారీ ఆదాయం, విత్‌డ్రాయల్ వివరాలు క్షుణ్ణంగా తెలుస్తాయి. అందుకే అకౌంట్ ఉన్నవారికి బ్యాంకులు తక్కువ వడ్డీ రేటు లేదా ప్రాసెసింగ్ ఫీజులతో రుణం తొందరగా వచ్చేందుకు వీలుంటుంది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో.. లేదా పబ్లిక్ సెక్టార్ యూనిట్స్‌లో ఉద్యోగం చేస్తున్న వ్యక్తులకు ఇంకా ఎంఎన్‌సీ లేదా ప్రముఖ పేరున్నటువంటి కంపెనీల్లో పనిచేసేవారికి లోన్లు ఇచ్చేందుకు బ్యాంకులు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాయి. ఈ ఉద్యోగ సంబంధిత పే స్లిప్స్ బ్యాంకుకు సమర్పించి లోన్ మంజూరు చేయమని కోరొచ్చు.చివరగా పర్సనల్ లోన్లపై బ్యాంకులు వడ్డీనే కాకుండా.. ప్రాసెసింగ్ ఫీజు, జీఎస్టీ వంటి ఇతర ఛార్జీలు విధిస్తాయి. కొన్ని బ్యాంకులేమో ఫ్లాట్ ప్రాసెసింగ్ ఫీజులు వసూలు చేస్తే.. ఇంకొన్ని లోన్ మొత్తంపై 1-3 శాతం వరకు ఫీజు వసూలు చేస్తాయి. లోన్ టెన్యూర్‌కు ముందే క్లోజ్ చేస్తే.. ఫోర్ క్లోజర్ ఛార్జీలు వసూలు చేస్తాయి.

## పాన్ కార్డును కచ్చితంగా అప్డేట్ చేసుకోవాలా? క్యూఆర్ కోడ్ కార్డు కోసం అప్లై చేయాలా?

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఇటీవల కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగా పాన్ 2.0 ప్రాజెక్ట్ ఒకటి. పాన్ 2.0 ద్వారా పాన్ కార్డు ఆధునికీకరణకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు కింద.. ఇదివరకే జారీ చేసిన పాన్ కార్డుల్ని.. క్యూఆర్ కోడ్‌తో ఉచితంగానే అప్‌గ్రేడ్ చేయనున్నారు. అయితే దీని కోసం కచ్చితంగా అప్డేట్ చేసుకోవాల్సిందేనా. కొత్త కార్డు కోసం అప్లై చేసుకోవాలా చూద్దాం.టాక్స్ పేయర్లకు మరింత మెరుగైన సర్వీసుల్ని అందించేందుకు కేంద్ర ప్రభుత్వం.. ఇటీవల పాన్ 2.0 ప్రాజెక్టును తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఈ పాన్‌ను ప్రభుత్వ ఏజెన్సీలకు సంబంధించిన అన్ని డిజిటల్ సిస్టమ్స్‌లో సామాన్య వ్యాపార గుర్తింపుగా (కామన్ బిజినెస్ ఐడెంటిఫయర్) చేసేందుకు కేంద్రం దీనికి ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్ట్ విలువ రూ. 1435 కోట్లు. ఈ ప్రాజెక్టుతో టాక్స్‌పేయర్ల రిజిస్ట్రేషన్ సేవల్ని సాంకేతికంగా మార్పు చేయడంతో పాటు.. ఈజీగా, వేగంగా మరింత మెరుగైన నాణ్యతతో సేవలు అందించేందుకు వీలవుతుందని భావిస్తున్నారు. ఈ సమయంలోనే పాన్ కార్డు హోల్డర్లకు చాలా అనుమానాలు ఉన్నాయి. కచ్చితంగా క్యూఆర్ కోడ్‌తో కార్డు అప్డేట్ చేసుకోవాలా.. పాతవి పనిచేయవా.. కొత్త వాటి కోసం అప్లై చేసుకోవాలా తెలియక తికమకపడుతున్నారు. ఇప్పుడు ఇక్కడ ఫ్రీక్వెంట్లీ ఆస్క్‌డ్ క్వశ్చన్స్ ద్వారా దీనిపై క్లారిటీ తెచ్చుకుందాం.




### పాన్ 2.0 కింద ప్రస్తుత పాన్ కార్డును మార్చుకోవాలా? అప్డేట్ చేయాలా?

కాదు. అలాంటి అవసరం లేదు. పాన్ కార్డు హోల్డర్లు.. ఏదైనా అప్డేట్ లేదా కరెక్షన్ కోరుకోనంత వరకు.. పాన్ కార్డు మారదు. ఇప్పుడు పాన్ కార్డుల్ని కలిగి ఉన్నవారంతా 2.0 కింద కూడా కొనసాగుతారు.అప్‌గ్రేడెడ్ సిస్టమ్ కింద ప్రస్తుతం పాన్ కార్డు కలిగి ఉన్న వారు.. కొత్త కార్డు కోసం అప్లై చేసుకోవాలా?కాదు. పాన్ 2.0 అప్‌గ్రేడెడ్ సిస్టమ్ కింద ఇప్పుడు పాన్ కార్డు కలిగి ఉన్న వారు మరో కొత్త దాని కోసం అప్లై చేసుకోవాల్సిన పని లేదు.

### ఒకటి కంటే ఎక్కువ పాన్ కార్డులు ఉంటే?

ఆదాయపు పన్ను చట్టం- 1961 నిబంధనల ప్రకారం.. ఎవరైనా ఒకటి కంటే ఎక్కువ పాన్ కార్డుల్ని కలిగి ఉండకూడదు. ఎవరైనా ఒకటి కంటే ఎక్కువ పాన్ కార్డుల్ని కలిగి ఉన్నట్లయితే నోటీసులు అందుకుంటారు. అదనంగా ఉన్న పాన్ కార్డును రద్దు చేయాలి లేదా డీయాక్టివేట్ చేయాల్సి ఉంటుంది. పాన్ 2.0 ఇప్పుడు మెరుగైన మెకానిజంతో పనిచేస్తుంది. నకిలీ రిక్వెస్టుల్ని ఈజీగా గుర్తిస్తుంది. పాన్ కార్డు దుర్వినియోగాన్ని తగ్గిస్తుంది.క్యూఆర్ కోడ్ పాన్ కార్డుల రాకతో పాతవి పనిచేయవా?క్యూఆర్ కోడ్ అనేది కొత్త ఫీచర్ ఏమీ కాదు. 2017-18 నుంచి ఇవి పాన్ కార్డులతో వస్తున్నాయి. కొన్ని మెరుగుదలలతో పాన్ 2.0 ప్రాజెక్టులో అదే కొనసాగుతుంది. క్యూఆర్ కోడ్ లేకుండా పాన్ కార్డు కలిగి ఉన్న వారు.. ఇప్పుడు కొత్త కార్డు కోసం అప్లై చేసుకునే అవకాశం ఉంది.ఇక క్యూఆర్ కోడ్‌తో కొత్త పాన్ కార్డు పొందాలంటే రూ. 50 చెల్లిస్తే మీ ఇంటికే వస్తుంది. క్యూఆర్ కోడ్‌తో పాన్ కార్డును రీప్రింట్ చేసుకోవచ్చు. %చీూణూ% వెబ్‌సైట్ ద్వారా దీని కోసం అప్లై చేసుకోవచ్చు.

## ట్యాక్స్ పేయర్లూ..'జులై' డెడ్‌లైన్ మిస్సయ్యారా?

# నో టెన్షన్.. వెంటనే ఇలా చేయండి!




వ్యక్తిగత ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు ఇదే చివరి అవకాశం. మీరు రిటర్నులు దాఖలు చేయడంలో జులై 31 డెడ్‌లైన్ మిస్సయ్యారా? అయితే ఇది మీకోసమే. మీరు ఈ నెలాఖరు వరకు బిలేటెడ్ ఐటీఆర్ ఫైల్ చేయవచ్చు. మరి ఎంత జరిమానా పడుతుంది? ఏం చేయాలి? అనే విషయాలు తెలుసుకుందాం.ఆదాయపు పన్ను చెల్లింపుదారులు ప్రతి సంవత్సరం కచ్చితంగా ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ ఫైల్ చేయాల్సి ఉంటుంది. ఎలాంటి ట్యాక్స్ ఆడిట్ అవసరం లేని వారికి జులై 31 వరకు గడువు ఉంటుంది. అయితే, వివిధ కారణాలతో చాలా మంది ఈ గడువులోపు తమ ట్యాక్స్ రిటర్న్స్ ఫైల్ చేయలేకపోతారు. దీంతో చాలా మంది ఆందోళన చెందుతుంటారు. కానీ, ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదు. జులై 31 డెడ్‌లైన్ మిస్సైన వారికి ఇంకో అవకాశం ఉంటుంది. డిసెంబర్ 31వ తేదీలోపు బిలేటెడ్ ఐటీఆర్ ఫైల్ చేసేందుకు ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం అవకాశం కల్పిస్తుంది. అయితే, ఇక్కడ జరిమానాలు సహా తెలుసుకోవాల్సిన విషయాలు ఉన్నాయి.ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 139(4) కింద బిలేటెడ్ ఐటీఆర్ ఫైల్ చేయవచ్చు. అసెస్మెంట్ ఇయర్ ముగిసే సమయానికి మూడు నెలల ముందుగానే ఫైల్ చేయవచ్చు. అంటే డిసెంబర్ 31 వరకు గడువు ఉంటుంది. గత ఆర్థిక సంవత్సరం 2023-24 (అసెస్మెంట్ ఇయర్ 2024-25)కి సంబంధించి బిలేటెడ్ రిటర్న్స్ ఫైల్ చేయవచ్చు. అయితే, సెక్షన్ 234%ఖీ% ప్రకారం పెనాల్టిలు కట్టాల్సి ఉంటుంది. రూ. 5 లక్షల వార్షిక ఆదాయం దాటిన వారు రూ.5 వేలు కట్టాలి. అదే రూ.5 లక్షల లోపు వార్షిక ఆదాయం ఉంటే వారు రూ.1000 ఫైన్ కట్టాల్సి వస్తుంది.దీంతో పాటుగా సెక్షన్ 234ఏ కింద ట్యాక్స్ బకాయిలపై నెలకు 1 శాతం చొప్పున వడ్డీ చెల్లించాల్సి వస్తుంది.అలాగే సెక్షన్ 234బీ కింద వార్షిక సంవత్సరం ముగిసే నాటికి 90 శాతం ట్యాక్స్ చెల్లించకుంటే సైతం 1 శాతం వడ్డీ పడుతుంది. సెక్షన్ 234సీ ప్రకారం అడ్వాన్స్ ట్యాక్స్ చెల్లింపులు చేయకుంటే బకాయిలపై 1 శాతం వడ్డీ పడుతుంది. వీటన్నింటిని చెల్లిస్తూ బిలేటెడ్ ఐటీఆర్ ఫైల్ చేయవచ్చు. అందుకు గడువు డిసెంబర్ 31 వరకు ఉంటుంది. ఆ తర్వాత సైతం చెల్లించకపోతే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవలసి వస్తుంది. కొన్నిసార్లు జైలుకు సైతం వెళ్లాల్సి వస్తుంది.

### బిలేటెడ్ ఐటీఆర్ ఫైలింగ్ ప్రాసెస్..

ముందుగా ఇన్‌కమ్ ట్యాక్స్ ఇ-ఫైలింగ్ వెబ్‌సైట్లోకి మీ వివరాలతో లాగిన్ కావాలి.

ఇ-ఫైల్ పై క్లిక్ చేసి ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ ఎంచుకోవాలి. ఆ తర్వాత ఫైల్ ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్ ఎంపిక చేసుకోవాలి.

ఆ తర్వాత మీరు ఏ సంవత్సరానికి బిలేటెడ్ ఐటీఆర్ ఫైల్ చేయాలనుకుంటున్నారో ఎంచుకోవాలి.

మీ ఆదాయం ప్రకారం సంబంధిత ఇన్‌కమ్ ట్యాక్స్ ఫామ్ ఎంచుకోవాలి.

పర్సనల్ ఇన్ఫర్మేషన్ సెక్షన్లో మీ వివరాలు ఇవ్వాలి.

సెక్షన్ 139(4) లో బిలేటెడ్ రిటర్న్స్ ఆప్షన్ సెలెక్ట్ చేయాలి. మీ ఆదాయ వివరాలు అందించాలి.

ఏదైనా ట్యాక్స్ పేమెంట్స్ పెండింగ్‌లో ఉంటే చెల్లించాలి.

మీ రిటర్న్స్ ఎలక్ట్రానిక్ విధానంలో వెరిఫై చేసి ఫైలింగ్ ప్రాసెస్ పూర్తి చేయాలి.

# నా వద్ద రూ.83 లక్షలు ఉన్నాయి.. వచ్చే నెల రిటైర్ అవుతా, నెలకు 3 లక్షలు రావాలంటే ఎక్కడ ఇన్వెస్ట్ చేయాలి?




పదవీ విరమణ తర్వాత స్థిరమైన రాబడి ఉండడం ఎంతైనా అవసరం. ఇందుకోసం మంచి పథకాలను ఎంచుకుని పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. నెల రోజుల్లో రిటైర్ అవుతున్న వ్యక్తి తన వద్ద ఉన్న రూ.83 లక్షలను ఎక్కడ ఇన్వెస్ట్ చేస్తే నెలకు రూ.3 లక్షల రాబడి వస్తుంది? పెట్టుబడి ప్రణాళికలు ఎలా ఉండాలి? అనేది ఆర్థిక నిపుణుల మాటల్లో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.సంపాదించే సమయంలోనే పదవీ విరమణ గురించి ప్లాన్ చేసుకోవాలని ఆర్థిక నిపుణులు చెబుతారు. రిటైర్మెంట్ తర్వాత వేతనం ఉండదు. దీంతో ఆర్థికంగా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. అందుకే పదవీ విరమణ తర్వాత వెంటనే నెల నెలా స్థిరమైన రాబడి వచ్చేలా పెట్టుబడులు పెట్టాలి. అప్పుడే జీవితం సాఫీగా సాగుతుంది. ఈ విషయంపై ఆర్థిక నిపుణుల వద్దకు చాలా ప్రశ్నలు వస్తుంటాయి. రిటైర్మెంట్ తర్వాత నెల నెల స్థిర ఆదాయం ఉండాలంటే ఏం చేయాలో చెప్పండని అడుగుతుంటారు. అలా ఓ వ్యక్తి అడిగిన ప్రశ్నకు సమాధానం తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.ప్రశ్న: నా వద్ద ప్రస్తుతం రూ.83 లక్షలు ఉన్నాయి. వచ్చే నెలలో నేను రిటైర్మెంట్ కాబోతున్నాను. పదవీ విరమణ తర్వాత నుంచే నాకు నెలకు రూ.3 లక్షలు స్థిరమైన రాబడి రావాలంటే ఎక్కడ ఇన్వెస్ట్ చేయాలి?సమాధానం: మీరు ఇంకో నెల రోజుల్లో పదవీ విరమణ చెందుతున్నారు. ఆ తర్వాత మీకు నెల నెలా స్థిరమైన రాబడి అనేది చాలా అవసరం. అయితే, రిటైర్మెంట్ తర్వాత షేర్లు, మ్యూచువల్ ఫండ్స్ వంటి హైరిస్క్ ఉండే పెట్టుబడి మార్గాలను ఎంచుకోవడం సరైనది కాదని చెప్పవచ్చు. హైరిటర్న్స్ కావాలనే ఉద్దేశంతో మీరు మీ ఆర్థిక భద్రత, భరోసాను విస్మరించవద్దు. హైరిటర్న్స్ వస్తాయని చెబుతూ మోసాలు చేస్తున్న వార్తలు మీరు చూసే ఉంటారు. మీ డబ్బులను సురక్షితమైన మార్గంలో ఇన్వెస్ట్ చేయడం మంచిది.మీరు పదవీ విరమణకు చేరువలో ఉన్నారు కాబట్టి కేంద్ర ప్రభుత్వం అందిస్తోన్న సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ సరైనదిగా చెప్పవచ్చు. ఇందులో మీ వద్ద ఉన్న రూ.83 లక్షల నుంచి రూ.30 లక్షలు ఇన్వెస్ట్ చేయండి. ప్రస్తుతం ప్రభుత్వం దీనిపై రూ.8.2 శాతం వడ్డీ ఇస్తోంది. 5 సంవత్సరాల కాల పరిమితి ఉంటుంది. మీకు మూడు నెలలకు ఒకసారి రూ.61,500 వడ్డీ లభిస్తుంది. మొత్తం 5 సంవత్సరాల్లో రూ.12.30 లక్షల మేర వడ్డీ లభిస్తుంది. ఇక మీ భార్య పేరుపైనా మరో ఖాతా తీసి మరో రూ.30 లక్షలు ఇన్వెస్ట్ చేయడం ద్వారా ఏడాదికి మరో రూ.2.46 లక్షల వడ్డీ వస్తుంది. దీంతో ఇద్దరి వడ్డీ కలిపి నెలకు రూ.40 వేల పైన స్థిర ఆదాయం వస్తుంది. ఎలాంటి రిస్క్ ఉండదు.మీ వద్ద ఉన్న రూ.83 లక్షలపై నెలకు రూ.3 లక్షలు రావాలంటే మీకు వార్షికంగా 44 శాతం రిటర్న్స్ రావాల్సి ఉంటుంది. ఇది దాదాపు అసాధ్యమనే చెప్పాలి. మ్యూచువల్ ఫండ్స్, స్టాక్స్‌లో కొన్నిసార్లు ఈ స్థాయి రిటర్న్స్ ఉన్నా హైరిస్క్ ఉంటుంది. తేడా వస్తే మొత్తం కోల్పోయే ప్రమాదం ఉంటుంది. అందుకే రిస్క్ లేని స్థిర ఆదాయం వచ్చే పథకాలను ఎంచుకోవడం మంచిది. మీరు రిస్క్ తీసుకుంటామని అనుకుంటే డైవెర్సిఫైడ్ మ్యూచువల్ ఫండ్స్‌ని ఎంచుకోవచ్చు. అయితే, ఇందులోనూ మీరు అనుకున్నంత రాబడి ఉండదని గమనించాలి. అన్నీ తెలుసుకున్నాకే ఇన్వెస్ట్ చేయాలి.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2018/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com